ప్రజాశక్తి

ఆదివారం 17 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడ కలెక్టరేట్లో నమూనా చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎలు విష్ణు, వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

- ఎంఎల్ఎ విష్ణు, జడ్‌పి చైర్‌పర్సన్ హారిక
- 'కాపు నేస్తం' కింద ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో

38,534 మందికి రూ.57.81 కోట్లు జమ

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : కాపు బలిజ, తెలగ ఒంటరి కులాల వారికి సామాజిక న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ కాపు నేస్తం పథకాన్ని ప్రవేశ పెట్టారనిప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో కాపు నేస్తం లబ్ధిని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ, మచిలీపట్నం కలెక్టరేట్లలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎంఎల్ఎలు విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, (మిగతా 6లో)

మచిలీపట్నం కలెక్టరేట్లో చెక్కు అందిస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, జెసి అపరాజిత సింగ్

రైతన్న నిలువు దోపిడీ

నిన్న ధాన్యం ధరలో కోత... నేడు ఎరువుల ధరలో మోత...

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కొన్ని రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్‌బికెలు) యూరియా అందుబాటులో ఉండటం లేదు. ఇండెంట్ పెట్టిన పది రోజులకు సరఫరా గాని సరఫరా కావడంలేదు. దీంతో ఎక్కువ మంది రైతులు ప్రయివేటు డీలర్ల వద్దే ఎరువులను కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీన్ని ఆసరా చేసుకుని వ్యాపారులు మార్కెట్లో యూరియా ధరలను అమాంతం పెంచేశారు. 45 కిలోల బస్తాకు సగటున రూ.30 నుంచి 40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. రైతులకు ఉపయోగం లేని మూడు టన్నుల కాంప్లెక్స్ ఎరువును అదనంగా కొంటేనే 10 టన్నుల యూరియాను డీలర్లు సరఫరా చేస్తుండడంతో పెట్టుబడి రాబట్టుకునేందుకు ధరలను పెంచి విక్రయిస్తున్నామని ఎరువుల దుకాణ యజమానులు చెబుతున్నారు. అదనపు ధరల నియంత్రణకు అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు నిలువుదోపిడీకి గురవుతున్నారు.

ఖరీఫ్ సీజన్లో సెప్టెంబర్ 15వ తేదీ వరకు జిల్లాలో 3 లక్షల 82 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. పంటల ఎదుగుదలకు, అధిక దిగుబడలకు వివిధ దశల్లో నత్రజని (యూరియా) అందించాలి. వరికి మూడు దఫాలుగా ఎకరాకు 90 కిలోలకుపైగా అందించాలి. జూలైలో కురిసిన అధిక వర్షాలకు 1.25 లక్షల ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ముంపు బారి నుండి బయటపడిన వరి పొలాలు కోలుకునేందుకు, ధ్వంసమైన పొలాల్లో తిరిగి నాట్లు వేసుకునేందుకు ఎకరాకు 25 నుంచి 30 కిలోల వరకు అదనంగా యూరియా అందించాల్సి వస్తోంది. వాతావరణంలో ఎండ తీవ్రత పెరగడం కారణంగానూ సాధారణ పొలాలకు అదనంగా నత్రజని అందించాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం పేరుతో ఎరువుల వినియోగం తగ్గించడానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం అదనపు అవసరాలకు తగినంతగా యూరియా నిల్వలను పెంచలేదు. స్టాక్ నిల్వలు అయిపోయి ఇండెంట్ పెట్టిన ఆర్‌బికెలకు వెంటనే యూరియా అందుబాటులోకి రావడం లేదు. జిల్లాలోని 250 ఫర్టిలైజర్ దుకాణాల్లో మరో 150 వరకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఏసిఎస్)లలో యూరియా విక్రయిస్తాయి. ఈ దుకాణాలకు 10 టన్నుల యూరియా సరఫరా చేసే క్రమంలో డీలర్లు...ఈ ప్రాంతంలో ఉపయోగించని కాంప్లెక్స్ ఎరువులను మూడు టన్నులు అదనంగా అంటగడుతున్నారు. ఈ ధరలను దుకాణ యజమానులు యూరియా విక్రయించే క్రమంలో రైతులు నుంచి వసూలు చేస్తున్నారు. 45 కిలోల యూరియా బస్తా రూ.266కు విక్రయించాల్సి ఉండగా... రూ.296 నుంచి రూ.310 వరకు విక్రయిస్తున్నారు. దీంతో బస్తాకు రూ.30 నుంచి రూ.40 వరకు రైతులు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. గతంలో రైతులు ధాన్యం విక్రయించే సమయంలోనూ తేమశాతాన్ని సాకుగా చూపి కొందరు మిల్లర్లు 75 కిలోల బస్తాకు సగటున రూ.200 వరకు ధరలో కోత వేశారు. ధాన్యం అమ్మకాలు, ఎరువుల కొనుగోళ్ల సమయాల్లో రైతులు నిలువుదోపిడికి గురవుతున్నారు.

అదనపు యూరియా ఏదీ?

2021-22 వ్యవసాయ సీజన్ ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య కృష్ణాజిల్లాలో 62,909 టన్నుల యూరియా బఫర్ నిల్వలున్నాయి. 2023-24 సీజన్‌కు సంబంధించి అదనపు నిల్వలు అందుబాటులో లేవు. ఇప్పటివరకు 35 వేల టన్నులు యూరియాను రైతులు వినియోగించారు. నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ, కృత్తివెన్ను తదితర మండలాల్లో ఇంకా ఖరీఫ్ నాట్లు సాగుతున్నాయి. దీనికితోడు ముంపునకు గురైన ప్రాంతాల్లో అదనంగా యూరియా వినియోగించాల్సి వస్తోంది. కొన్ని ఆర్‌బికెల్లో నిల్వలు అయిపోయిన వెంటనే స్టాక్ రావడం లేదు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేదనే కారణాన్ని చూపి వ్యాపారులు రైతుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం యూరియాను తగినంత సరఫరా చేసి వ్యాపారులు అదనపు వసూళ్లకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రలో ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర శనివారం విజయవాడ తూర్పు నియోజకవర్గంలో సాగింది. కష్ణలంక జూనియర్ కళాశాలకు వద్ద విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపల్ పాఠశాల, ప్రభుత్వ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ నేతలు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, విద్యార్థులకు వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కె.మన్మధ, అధ్యక్షులు టి.కుమారస్వామి, జిల్లా నాయకులు బి.మాధవ్, రిజ్వాన్, నరగ నాయకులు పునీత్ వర్మ, హేమంత్, చిన్నారి, జ్వలిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

న్యాయ దినోత్సవం వేడుకులు నిర్వహిస్తున్న దృశ్యం

నందిగామలో న్యాయ దినోత్సవ వేడుకులు

ప్రజాశక్తి - నందిగామ : ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా నందిగామ కోర్టు సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది నందిగామ జిల్లా కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి బాబూరావుకు ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ కోర్టు ఎజిపి మట్టా ప్రసాద్, మన్నెం నారాయణరావు, మాజీ పిపి గోపు శ్రావణ్, నందిగామ జిల్లా కోర్టు ఎజిపి దర్శి అర్జున, న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు, ఫణి, వేల్పుల ప్రభాకరరావు శుభాకాంక్షలు తెలిపారు.

18 నుంచి వినాయక చవితి ఉత్సవాలు

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక గొల్లపూడిలోని మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఈ 18 నుండి 23వ తేదీ వరకూ శ్రీ వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ మెంబర్స్ సొసైటీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా షాపు నెంబర్ 129 సమీపంలో ఏర్పాటు చేసిన పీఠంపై గణనాధుని నిలువెత్తు విగ్రహాన్ని లాంఛనంగా ప్రతిష్ఠించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వినాయక చవితి వేడుకల కరపత్రాలను విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పర్చూరి నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి కాసుల వెంకట నారాయణ, కాంప్లెక్స్ దేవాలయాల అభివృద్ధి కమిటీ కోశాధికారి నంబూరు సాంబశివరావు, కమిటీ సభ్యులు కాసుల వెంకట శ్రీనివాసరావు, పరుచూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

చీరల వేలంపాట

చీరల వేలం పాటలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో అమ్మవారికి సమర్పించిన చీరలు జాకెట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏసీ ఉత్తరం మేరకు ఇంద్రకీలాద్రి సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.వి.సుబ్బారావు పర్యవేక్షణలో ఈనెల 15, 16 తేదీలు (రెండు రోజులు) పాటు చీరలు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం కూడా చీరల వేలం పాట జరిగింది ఈ వేలం పాటలో చీరల అమ్మకం ద్వారా రూ.41,580 ఆదాయం వచ్చిందని దేవస్థాన అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు కోశాధికారి నింగిపిల్లి అప్పారావు మరిపిళ్ళ శ్రీనివాసరావు (పిపి) తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నరసింహారావు, పణుకు రమ, పిళ్ళా విజయ్, గూడేల రామకష్ణ (ఆర్కే), కుమార్, మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక ప్రజల సౌకర్యార్థం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్డును నిర్మిస్తున్నట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. శనివారం డివిజన్లోని జోజీ నగర్ వద్ద భాష్యం స్కూల్ ప్రక్కన ఉన్న రోడ్డును రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుగా అభివృద్ధి పరిచే పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ తమ 45వ డివిజన్ అభివృద్ధికి శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ భాగ్యలక్ష్మి తమకు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. డివిజన్లో అవసరమైన ప్రాంతాల్లో క్రమపద్ధతిలో రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వైసిపి నాయకులు మైలవరపు కష్ణ మాట్లాడారు.

ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

తిరువూరు పాఠశాలలో విద్యార్థుల ఆకృతి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సత్యనారాయణపురంలోని ఎకెటిపిఎంసి హైస్కూల్‌లో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం శనివారం జరిగింది. ముందుగా విద్యార్థులతో ఓజోన్ పొర సింబల్‌గా విద్యార్థులందరి చేత గొడుగులు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాస్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సూర్యునికి భూమికి మధ్యలో సూర్యుని నుండి వెలువడే అతి భయంకరమైన అతినీల లోహిత కిరణాలు భూమి మీదకు తాకుండా మధ్యలో ఓజోన్ పొర ఒక గొడుగు లాగా ఉంటూ మనల్ని కాపాడుతుందని అన్నారు. అనంతరం శిరీష నాగిని టీచర్ మాట్లాడారు. విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, స్లోగన్స్ నిర్వహించి, పాల్గొన్న విద్యార్థులకు హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ అధ్యక్షులు గిరిబాబు, పాఠశాల ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు ప్రభాకర్, శివ, నరసింహారావు ప్రకాష్, భరత లక్ష్మి, పద్మావతి తదితరులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
వన్‌టౌన్ : పర్యావరణ పరిరక్షణ సమాజంలో అందరి బాధ్యత కావాలని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు డాక్టర్ దీప్‌రాజ్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయనశాస్త్రం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'వాయు కాలుష్యంతో గ్లోబల్‌వార్మింగ్, ఓజోన్ పొరకు ప్రమాదం జరిగే అవకాశాలు' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ దీప్‌రాజ్ మాట్లాడుతూ గాలి, నీరు, మట్టి వంటి పదార్థాల నాణ్యతను తగ్గించే కారకాలను కాలుష్యంగా సాధారణ పరిభాషలో పిలుస్తుంటామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కాలుష్యానికి కారకులు కాకుండా విద్యార్థులు తమ జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు కాలుష్యాన్ని అరికట్టేందుకు పాటుపడాలన్నారు.
తిరువూరు : ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తిరువూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఓజోన్ సాంకేతికం ఆకతిలో విద్యార్థులు కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ భూమి మీద ప్రతి ప్రాణి బ్రతకడానికి ముఖ్య కారణం సూర్యుడన్నారు. సూర్యుని నుండి వెలుతురు, వేడి, భూమికి చేరుతున్నాయని, దీని వలన రాత్రి పగలు ఏర్పడి జీవులు మనుగడ సాగిస్తున్నాయన్నారు. భూమిపైన వ్యాపించివున్న గాలి పొరను వాతావరణని అంటారని, ఇది సుమారు 1000 కిలోమీటర్ల వరకు వ్యాపించి ఉంటుందని వెల్లడించారు. సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతి నీలలో హిత కిరణాలను భూమిపైన పడకుండా జీవులను కాపాడుతూ, ఓజోన్ పొర జీవావరణానికి ఒక రక్షక కవచంలా పని చేస్తుందని, అటువంటి ఓజోన్ కలుషిత మైన వాతావరణంతో నేడు ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. దీని కాపాడుకోవాలంటే చెట్లులు పెంచాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.(ప్ర.వి)

చంద్రబాబు విడుదల కావాలని దీక్షలు

గంపలగూడెంలో దీక్షలో మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శనివారం టిడిపి పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు రాళ్ళపూడి మాధవ, కమిటీ ఆధ్వర్యంలో చిట్టినగర్ 48వ డివిజన్‌లో యూనియన్ బ్యాంకు వద్ద రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు నల్లపాటి రాము మాట్లాడారు. ఈ దీక్షకు జనసేన నాయకులు సంఘీభావాన్ని తెలియపరిచారు. **నందిగామ :** నందిగామ పట్టణం రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు "రిలేనిరాహార దీక్షలను మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. నిరాహార దీక్షల్లో కంచికచర్ల మండలం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నందిగామ పట్టణంలో కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం గాంధీ సెంటర్ వరకు నిరసన ప్రదర్శనలు చేశారు. నందిగామ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని బండిపాలెంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ నిరాహార దీక్ష శిబిరాన్ని శ్రీరాం చిన్నబాబు ప్రారంభించారు. మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలు పాదయాత్ర చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, తెలుగు నాడు అంగన్వాడీ సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్నబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ల వెంకట నరసింహారావు ల ఆధ్వర్యంలో కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకష్ణ, ఎలమంచిలి రాఘవ, యానాల గోపీచంద్, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** జి.కొండూరు మండలం కౌలూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడారు. **గంపలగూడెం:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్త కషితో అధికార వైసిపి కొట్టుకుపోతుందని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం అన్నారు. శనివారం బాబు అరెస్టుకు నిరసనగా తోట మూలలో పెద్ద ఎత్తున ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది. సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నెట్టెం మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు అంతమొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, నియోజకవర్గం ఇంచార్జ్ చావల దేవత్, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎంఆర్‌కె ప్రసంగించారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి దీక్ష కార్యక్రమానికి స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు.

మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను తయారు చేసుకుని వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాలు మేలని తెలియజేసే కరపత్రాలు విడుదల చేశారు. **జగ్గయ్యపేట:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక విజ్ఞాన్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులచేత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేశారు. **వన్‌టౌన్ :** తులసీ విత్తనాలను ఉంచి తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను కళాశాలలో విద్యార్థులకు, సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు పంపిణీ చేశారు. గణపతి విగ్రహాలను పూజ చేసిన తరువాత మట్టికుండీలో నిమజ్జనం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

నేడు ఉచితంగా వినాయక మట్టి విగ్రహాల పంపిణీ : బుల్లెబ్బాయి
వినాయక చవితి సందర్భంగా శబరిమల అయ్యప్ప సేవా సమాజం, ఆంధ్రప్రదేశ్ శ్రీ గణేష్ ఉత్సవ సమితి - విజయవాడ మహానగర్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో ఎనిమిది ప్రాంతాల్లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ నిర్వహించనున్నట్లు శబరిమల అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర కోశాధికారి అవ్వారు బుల్లెబ్బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు వన్‌టౌన్ లంబాడీపేట ఫైర్ స్టేషన్ ఎదుట, వాగుసెంటర్, నెహ్రూ బొమ్మసెంటర్, కొత్తపేట, శారదాకాలేజ్ సెంటర్, బి.ఆర్.టి.ఎస్. రోడ్, సత్యనారాయణపురం, మధురానగర్, స్టేట్ బ్యాంక్ ఎ.టి.యమ్. వద్ద, ఫోస్టాఫీస్ సెంటర్, గాంధీనగర్, సత్యంగారి హోటల్ సెంటర్, సర్వీస్ రోడ్, కష్ణలంక, శివాలయం సెంటర్, స్వాతిరోడ్, భవానీపురం, కుంచనపల్లి, తాడేపల్లి తదితర సెంటర్లలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ జరుగుతుందని తెలిపారు.

గంపలగూడెంలో పౌష్టికాహార మాసోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక ఐసిడిఎస్ 63వ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ముని లక్ష్మి మాట్లాడుతూ, బాలింతలకు గర్భిణీ స్త్రీలకు, తల్లిపాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మూడు నుండి ఐదు సంవత్సరాల్లో పిల్లలకు బాలామృతం, పిల్లల వెయ్యి రోజులు పెంపకంపై ప్రత్యేక సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం టౌన్‌కుచెందినకార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం: ఈ నెల 19,20,21 తేదీలలో జరగనున్న స్కూల్ గేమ్స్ ప్రాంగణాన్ని అధికారులు శనివారం పరిశీలించారు. మండల స్థాయిలో పూర్తి చేసుకున్న విద్యార్థులు మూడు రోజులపాటు నియోజకవర్గ స్థాయిలో క్రీడల్లో పాల్గొనున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకీఈ ఏర్పాట్ల ప్రక్రియను స్థానిక ఎంపిడిఒ వైపి రెడ్డి ఎంఇఒ పివిడిఎల్ నరసింహారావు, క్రీడల నియోజకవర్గ కన్వీనర్ గుర్రం గోపాలరావులు పరిశీలించారు. క్రీడా ప్రాంగణాన్ని డోజర్‌తో పునరుద్ధరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం, కనుమూరు, కెజిబివి, మోడల్ స్కూల్, ఆర్లపాడు, పెనుగొలనుపాఠశాలల పిఈటిలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ర్యాలీ

నందిగామ : నందిగామలో ఆరోగ్య సేవలు ముమ్మరంగా అందించాలని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం నందిగామ మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ర్యాలీ నిర్వహించారు. గాంధీ సెంటర్‌లో ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించనున్నట్లు తెలిపారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని తొర్రగుంటపాలెం డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కెడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.(ప్ర.వి)

ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా?

• సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సర్పంచ్

అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఇసుక విక్రయాలకు, తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? అంటూ శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ అధికారులను ప్రశ్నించారు. ఘంటసాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేమూరి రజని కుమారి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ రవిప్రసాద్ మాట్లాడుతూ జేపీ సంస్థ ఇచ్చిన అనుమతుల కాలం ముగిసిపోయిందని తెలుస్తున్నప్పటికీ శ్రీకాకుళం ఇసుక రీచ్ లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు, విక్రయాలు జరుగుతున్నా యన్నారు. అనుమతులు విషయాన్ని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పే నాథుడే లేరన్నారు. కనీసం సంబంధిత శాఖాధికారులైనా అనుమతులు చూపించాలన్నారు. అనుమతులు లేకపోతే అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీని ఎందుకు నిలుపుదల చేయటం లేదని ప్రశ్నించారు. తవ్వకాలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను స్థానిక ప్రజాప్రతినిధులకు చూపించాల్సిన అవసరం లేదా అన్నారు. నిబంధనల ప్రకారం ఇసుక విక్రయాలు జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలకు మించి అధికంగా లోడుతో వాహనాలు తిరుగుతున్నా సంబంధిత శాఖాధికారులు పట్టిపట్టన్నట్లుగా వ్యవహరించటం దారుణమన్నారు. మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులను ఎన్నిసార్లు అడిగినా అనుమతులు చూపించకపోవటంతో అనుమతులకు సంబంధించిన నకళ్ళు ఇప్పించాల్సిందిగా ఈ నెల 2వ తేదీన శ్రీకాకుళం గ్రామపంచాయతీ తీర్మానం చేయటం జరిగిందన్నారు. ఓటిఎస్ పట్టాలు నేటికీ లబ్ధిదారులకు ఇవ్వకపోవటం అధికారుల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుండేరుకు వచ్చిన వరద నీటితో కరకట్ట తెగిపోయినా పట్టించుకున్న దాఖలాలు లేవని, తామే స్వయంగా కరకట్ట తెగిపోయిన ప్రాంతాన్ని తాత్కాలికంగా మరమ్మతులు చేయించామన్నారు. కరకట్టను పటిష్టపర్చాల్సిన బాధ్యత సంబంధిత శాఖాధికారులకు లేదా? అని ప్రశ్నించారు. ఈ విషయమై ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాన్ని అభివద్ధి చేసేందుకు ఎస్టిమేట్ రూపొందించాలని డ్రైనేజీ శాఖాధికారులకు సూచించగా, వేసవికాలంలో బలహీనంగా ఉన్న ప్రాంతాన్ని బలపరుస్తామని తెలిపారు. యందకుదురు ఎంపీటీసీ సభ్యులు సిద్దినేని కుమార్ రాజా మాట్లాడుతూ ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో 3 లక్షలు అభివద్ధి పనులు మంజూరు చేశారని, చేసిన పనులకు ఇంత వరకు ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదని బిల్లులు ఇప్పించాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో కెవి.సుబ్బారావు మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల బిల్లులు ఆలస్యమైన మాట వాస్తవమేనని, త్వరలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఆర్ అండ్ బి ఏఈ రమేష్, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్, ఎంపిడివో కె.వి.సుబ్బారావు తహసీల్దార్ బి. రామానాయక్, ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

వైసిపి ఉయ్యూరు పట్టణ అధ్యక్షులుగా అబుకలాం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వైసీపీ ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడిగా అబుకలాం నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విశేష సేవలిందిస్తున్న అబుకలాం పట్టణ పార్టీ అధ్యక్షుడుగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు. ఏఎంసీ మాజీ ఛైర్మగా పనిచేసిన కలాంకు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్ష లు తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే కేపీ సారథి ఇతర నా యకులకు కలాం కతజ్ఞతలు తెలిపారు.

సభ్యత్వ నమోదు కిట్ల పంపిణీ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వ కిట్లను నమోదు చేసిన వాలంటీర్లకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన సైనికులకు అండగా ఉండాలని, క్రియాశీలక సభ్యత్వ నమోదు తో పాటు ప్రమాద బీమా పథకాన్ని ఏర్పాటు చేశారని, దేశంలోనే తొలిగా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రమాద బీమా కల్పించి జన సైనికులకు అండగా ఉన్న పార్టీ జనసేన పార్టీ అని బండి రామకష్ణ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జిల్లా ఉపాధ్యక్షులు వంపు గడవల చౌదరి, బీరం సుదర్శన్, తోట రాజేష్, కందుల ఫణి, ఈవన మణిబాబు, లక్ష్మణవేముల చక్రి పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాగాయలంక మండల నూతన కమిటీని జిల్లా యూనియన్ అధ్యక్షులు గోపీచంద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ప్రకటించారు. మండల అధ్యక్షులుగా వి నాగబాబు, ప్రధాన కార్యదర్శిగా బిరాజేష్, ఉపాధ్యక్షులుగా ఓ వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఎస్ కే ఆయేషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా లక్ష్మీకాంతమ్మ , జాయింట్ సెక్రెటరీలుగా ఉదయ్ భాస్కర్ డి లక్ష్మి, అసోసి అసోసియేటెడ్ ప్రెసిడెంట్గా సాంబశివరావు, కార్య నిర్వాహక సభ్యులుగా టి గోపిరాజు, వివి సాయి శివరావు, దివ్య, దుర్గ, పి గోవింద్ ఏ హేమ కుమార్ లను ఎంపిక చేశారు. ఈ కమిటీ మండల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సంఘం బలోపేతం కోసం పనిచేస్తుందని గోపీచంద్ తెలిపారు.

ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : సూర్యుని నుంచి ప్రకతి అవసరమైన వేడితో పాటు జీవులకు హాని కలిగించే అతినీలలోహిత కిరణాలు కూడా వెలువడతాయని వాటి నుండి జీవులను రక్షించే ఓజోన్ పొరను రక్షించుకోవడం మనందరి బాధ్యతని ఇంచార్జ్ హెచ్ఎం దారపురెడ్డి భాస్కరరావు విద్యార్థులకు తెలిపారు. రేమల్లె హైస్కూల్లో శనివారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశ్రామిక విప్లవంతో మానవుని చర్యల వల్లే అడవుల విస్తీర్ణం తగ్గి గ్లోబల్వార్మింగ్తో ఓజోన్ పొర క్షీణించిందని, దీని వల్ల దుష్పరిణామాలకు అవకాశముందని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో ఓజోన్ రూపంలో ఏర్పాటు చేసిన ఆకతి అహూతులను ఆకట్టుకుంది. మొక్కలను పెంచడం ద్వారా ఓజోన్పరను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె.వెంకట కుమారి, పద్మ, సువర్చల, రవిబాబు, వెంకటేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీలో ఓజోన్ పై వర్క్ షాప్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీలో ప్రపంచ ఓజోన్ పొర దినోత్సవం సందర్భంగా రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భముగా విద్యార్థులు ఓజోన్ పొరను రక్షించుకోవడానికి తీసుకో వలసిన జాగ్రత్తలను ట్వింకిల్ సాయి, రోష్ణ సత్య, బాలాజీ లు నాటిక రూపంలో ప్రదర్శించారు. మొక్కలు పెంపకం ద్వారా నే ఓజోన్ పొరను కాపాడుకొగలం అనే సందేశాన్ని విస్తతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి అని చాటిచెప్పారు. రసాయన శాస్త్ర విభాగం అధిపతి డా రామ శేఖర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవరించిన కార్యక్రమంలో సహ ఆచార్యులు డా అనిల్ కుమార్, డా రవి, డా పుష్పలత, డా రాంబాబు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షత వహించి ప్రసంగించారు. విద్యార్థులు పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని, మన భావితరాలు సుఖ జీవనం సాగించడానికి ఇది ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ఎకో క్లబ్ ద్వారా రసాయన శాస్త్ర విభాగ ఉపాధిపతి డాక్టర్ జి నాగార్జున అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. **ప్రజాశక్తి- ఉయ్యూరు** : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరు బాధ్యతగా గుర్తెరగాలని ఏజీఅండ్‌ఎస్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించు కుని కళాశాల రసాయన శాస్త్ర విభాగం, పీజీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వరంలో శనివారం కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించాంరు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారా ఓజోన్ పొర దెబ్బ తినడం వల్ల కలిగే అనర్థాలు తెలియజేశారు. ప్రత్యేక అధికారి సత్యనారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థుల చేత మొక్కలు నాటించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : ఓజోన్ పొరా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా దావాజిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రజిని కుమారి ఆధ్వర్యంలో వ్యాస రచన, చిత్రలేఖనం, వక్తత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలోని సైన్సు ఉపాధ్యాయులు, కో-ఆర్డినేటర్ కొమరగిరి అన్నపూర్ణ విద్యార్థులతో చేసిన మట్టి వినాయకుల ప్రతిమలు తల్లితండ్రులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసి జాగ్రత్తలు గూర్చి విద్యార్థులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ ఎస్.కల్పన, కష్ణాజిల్లా జేవికే కోఆర్డినేటర్ ఐమేశ్వరరావ్, సీర్ట్ బోర్డు మెంబర్ అరుణ మరియు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

విద్యుదాఘాతానికి కౌలురైతు మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పచ్చగడ్డికి కోస్తూ విద్యుదాఘాతానికి గుర్రై మండల పరిధిలోని కలువపాములలో కౌలు రైతు శనివారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సోలె వెంకటేశ్వరరావు (65) పచ్చగడ్డి కోసుకు వచ్చేందుకు పొలంవెళ్ళి గడ్డి కోస్తున్న సమయంలో భూమిమీద గడ్డిలో ఉన్న బోరు పంపు సర్వీసు వైరు గమనించకపోవడంతో వైరుతెగి విద్యుత్ షాకుతో అక్కడికక్కడే మతిచెందాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయంలో డిజిటల్ సేవలు

ప్రజాశక్తి-గన్నవరం : గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని, మారు తున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ సేవలు అందు బాటు లోకి వస్తున్నా యని అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతా రావురావు అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథా లయానికి ఆ సంస్థ పంపిన జిరాక్స్ మెషిన్ ను శనివారం ప్రారంభించారు. ఈ సం. దర్భంగా నర్రా సీతారామారావు మాట్లాడుతూ పాఠకులకు, నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నా యన్నారు. అవసరమైన పేపర్లను జిరాక్స్ తీసుకునేందుకు మెషిన్ ను ప్రారంభించినట్లు చెప్పారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక గదిని కేటాయించినట్లు తెలిపారు. గ్రంథాలయ ఇన్ఛార్జి దొండపాటి బాబూరావు, బీడీసీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 18వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చైల్డ్ హుడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు గ్రూప్ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణానికి హాని కలగని విధంగా పండుగలు చేసుకోవాలన్నారు. దేశం మొత్తం వినాయక చవితిని పండుగ చేసుకునేందుకు సిద్ధపడుతున్న తరుణంలో పండుగలు సంప్రదాయాల తో పాటు సామాజిక బాధ్యత గా తీసుకొని ప్రకతితో మమేకం అవుతూ నేల నీరు చెట్టు పుట్టను ఆరాధించడం మన సంస్కతిలో భాగమేనని చెప్పారు. కావున వినాయక చవితి పండుగకు వాతావరణానికి కాలుష్యం కానీ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని శ్రీనివాసరావు తెలిపారు

ప్రణాళికాబద్దంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు : సిఐ

ప్రజాశక్తి-చల్లపల్లి: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమాజానికి, కళాశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని చల్లపల్లి సీఐ బి. భీమేశ్వర రవికుమార్ పేర్కొన్నారు. శనివారం చంద్రరాజేశ్వరరావు వికాసకేంద్రం లో చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే సందడి గా జరిగింది. ముఖ్య అతిథిగా పాలోన్న సీఐ మాట్లాడుతూ ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఎంతో మంది విద్యార్థుల అభ్యున్నతి కి కషి చేస్తున్న కళాశాల యాజమాన్యంకి, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివ ప్రసాద్, ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీమ్, మోటివేటివ్ స్పీకర్ అబ్దుల్ అజీమ్ లు ప్రసంగిస్తూ విద్యార్డులు సాదించాల్సి న లక్ష్యాలను వివరించారు. విశ్రాంత ప్రిన్సిపాల్స్ తగిరిశ సాంబశివరావు, ఎన్.రామారావు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్డులు ఆట పాటలతో సందడి చేశారు.

నేడు, రేపు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-విజయవాడ : ఆదివారం, సోమవారం సెలవు రోజులు అయినప్పటికీ ఎపిసిపిడిసిఎల్ కష్టమర్ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎ మురళిమోహన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...సెలవులయినప్పటికీ విద్యుత్ వసూలు కేంద్రాలు యధావిధిగా పని చేస్తాయన్నారు. ఈ సదవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

29న దళిత రక్షణ యాత్ర మహాధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సెప్టెంబర్ 17 నుండి 26 వరకు దళితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దళిత రక్షణ యాత్రకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు జి.నటరాజ్, కోట కళ్యాణ్ తెలిపారు. పట్టణంలోని తొర్రగుంటపాలెం ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్ చేపల దుకాణం వద్ద నియోజకవర్గస్థాయి కుల వివక్ష పోరాట సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు ఆదిమళ్ళ అబ్రహం అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నటరాజ్, కళ్యాణ్‌లు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఈనెల 19వ తేదీ జగ్గయ్యపేట మండలం, 20వ తేదీ వత్సవాయి మండలం, 21వ తేదీ పెనుగంచిప్రోలు మండలాల్లో దళితుల పల్లెల్లో సమస్యలు తెలుసుకునేందుకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమం కోసం ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధులను నిలుపుదల చేసి ఆ నిధులను నవరత్నాలకు బదిలీ చేయడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో దళితుల పల్లెలు అభివద్ధి చేసేవారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కష్ణ, జుజ్జువరపు వెంకటరావు, పెద్ద పోగు సిల్వా రాజు, యంత్రాతి ప్రకాష్ రావు, కరిసే మధు, ఫ్రాన్సిస్, బిక్షం, నాగభూషణం, వెంకయ్య, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నటరాజ్

జగనన్న పాలవెల్లువలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

డ్వాక్రా మహిళలకు జగనన్న పాలవెల్లువ

ప్రజాశక్తి - వత్సవాయి : డ్వాక్రా మహిళలకు జగనన్న పాలవెల్లువ ద్వారా రుణాలందిస్తామని కెడిసిసి బ్యాంకు మేనేజర్ కె.రమేష్ తెలిపారు. మక్కపేట గోపినేనిపాలెం, మంగొళ్లు, దేశపాలెం, భీమవరం, గ్రామాల డ్వాక్రా గ్రూప్ మహిళలకు జగనన్న పాలవెల్లువపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలవెల్లువా డాక్రా మహిళలకు గేదెల రుణాలు కోసం కనిష్టంగా 30 వేల రూపాయల నుంచి గరిష్టంగా లక్ష రూపాయలు వరకు రుణం అందిస్తామని తెలిపారు. జగనన్న పాలవెలుగుతో మహిళా పురోగతి చెందుతుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పశుగ్రాస విత్తనాలు దాన అమతం అందిస్తామన్నారు. పశుగ్రాసాన్ని ముక్కలు చేసే షాఫ్ కట్టర్‌ను ప్రభుత్వం 40 శాతం రాయితీతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కపేట గ్రామ సర్పంచ్ గుడేటి సారమ్మ, బాణావతి శ్రీనివాసరావు మండల సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష పశు వైద్యాధికారి కే శ్రీను నాయక్ పాల్గొన్నారు.

నందిగామలో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ జయరామ్

మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో ఒకటవ వార్డు నందు శనివారం మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. ప్రతి వార్డులో వేకువజామున డే ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనాసాగరంలో చర్చి ఏరియాలోని వీధులను పరిశీలించారు. వార్డులోని ప్రజలు మంచినీటి సమస్యలను, వీధి లైట్ల సమస్యలను తెలుపగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు వార్డులో జరుగుచున్న కాలవలలో దోమల మందు పిచికారి, డే ఫాగింగ్ పరిశీలించారు. ఫాగింగ్ నిర్వహించిన ప్రదేశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైస్ చైర్మన్ పాకాలపాటి కష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొక్లెయిన్ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల శివారు దొనబండ రాళ్ల క్వారీల వద్ద కొండపై భాగంలో పొక్లెయిన్ మరమ్మత్తులు చేస్తున్న సమయంలో అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ప్రోక్లైన్ క్రిందపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అనీల్ యాదవ్ అనే కార్మికుడు పొక్లెయిన్ సహాయకుడిగా పనిచేస్తూ శనివారం కొండపై భాగాన చేరుకునే సమయానికి ప్రోక్లైను మరమ్మతులకు గురై నిలిచిపోయింది. ప్రోక్లైను మరమ్మత్తులు చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా కిందకు జారి అదుపుతప్పి పల్టీ కొట్టడంతో మరమ్మత్తులు చేస్తున్న అనిల్ యాదవ్ ప్రోక్లైన్ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అనిల్ యాదవ్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.. ప్రోక్లైన్ జారిపడిన సమయంలో ప్రోక్లైన్లో ఉన్న డ్రైవరు పక్కకు దూకి ప్రాణాలు దక్కించుకున్నాడు.. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నారాయణలో గణేష్ ఉత్సవాలు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం హరీష్ బసవరాజు, ఆర్ఐ మేక బసవరాజు మాట్లాడుతూ అందరూ జరుపుకునే పండుగలు వినాయక చవితి ఒకటి అని అందరూ మట్టి వినాయకుడిని పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మున్సిపల్ పరిధిలోని శాంతినగర్, విష్ణు ప్రియనగర్ తదితర ప్రాంతాల అభివృద్ధికి చేస్తానని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శనివారం జగ్గయ్యపేట పట్టణం 14వ సచివాలయం 31 వ వార్డు శాంతినగర్, విష్ణుప్రియ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రోడ్లు, డ్రైన్లు, వాటర్ ట్యాంక్, ఓపెన్ పార్కులు, ఓపెన్ జిమ్, వీధిలైట్లు, కమ్యూనిటీ హాల్ వంటి తదితర మౌలికసౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిస ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరామయ్య, పందుల రోశయ్య,తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 9, 10 వార్డుల్లో 6వ సచివాలయం పరిధిలో గల అంగన్వాడీ కేంద్రంలోని పోషకాహార మహోత్సవం 16వ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంరక్షణ గురించి గర్భవతులకు కావాల్సిన పోషకాహారం తీసుకొనే పద్ధతిని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శారద వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా కార్యదర్శి షమీమునిషా బేగం, ఏ ఎన్ ఎం మాధవి పోషక ఆహారం గురించి గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎస్ సీతా మహాలక్ష్మి, కే శ్రీదేవి, ఆశ వర్కర్స్ టి వెంకటేశ్వరమ్మ, ఎస్కే నజ్మా, అంగన్వాడి ఆయాలు ఎండి మస్తాన్, బి కే నాగలక్ష్మి, కే హైమావతి, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని కొత్త కళ్యాణ మండపంలో వాగ్దేవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకల్లో శనివారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకొని భావి భారత పౌరులుగా మారాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి వాగ్దేవి కళాశాలలో అన్ని గ్రూపుల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులు షేక్ షహనా, నామ అఖిల, బాలు త్రివేణి, సుప్రియలను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అభినందించారు. సామినేని విమలభాను ఫౌండేషన్ ద్వారా రాష్ట్రస్థాయిలో మంచిర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, మండల యూత్ అధ్యక్షులు బజార్ సాయి, భీమవరం సీనియర్ నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, పెనుగంచిప్రోలు సచివాలయాలు కన్వీనర్ కన్నమాల శామ్యూల్, కళాశాల ప్రిన్సిపల్ సురేష్, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

వినాయక చవితి పందిళ్లకు రూ.3 లక్షలు విరాళం

ప్రజాశక్తి - భవానీపురం : వినాయక చవితి పండుగ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లకు జనసేన మైనార్టీ నాయకులు, విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దిన్ (ఐజా) సుమారు మూడు లక్షల రూపాయల విరాళాలను శనివారం భవానీపురంలోని తన కార్యాలయంలో వినాయక చవితి నిర్వాహకులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంకు చెందిన సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ వారికి రు. 50 వేలు, మెగా ఫ్రెండ్స్ యూత్‌కు 30 వేలు, గణపతి సేవా సమితికి రూ. 40 వేలు, లక్ష్మీ గణపతి ఫ్రెండ్ సర్కిల్ వారికి 10 వేలు చొప్పున ఇలా అనేక పందిళ్ళ వారికి మొత్తంగా మూడు లక్షల రూపాయలను అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా తాము వినాయక చవితి వేడుకలను జరుపుకునేందుకు ఆర్థిక సహకారం అందజేసిన మైనార్టీ నాయకులు గయాజుద్దీన్ (ఐజా)కు చవితి పందిళ్ల నిర్వాహకులు కతజ్ఞతలు తెలిపారు.

వినాయక చవితి పందిళ్ల నిర్వాహకులకు విరాళాలిస్తున్న గయాజుద్దీన్

రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులు

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఈరోజు ఉదయం ఎన్ఎస్ఎస్, రోటరీ క్లబ్ ఆఫ్ మ్యాంగో టౌన్ నూజివీడు వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 110 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని వారి యొక్క రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం మొదటిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకష్ణయ్య మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు సంవత్సరంలో మూడు సార్లు రక్తదానం చేయవచ్చని అలా చేస్తే ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణాలను కాపాడిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మైలవరం: రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ ఎస్.వి.ఎన్. నివతరావు అన్నారు. వరుణ్ మోటార్స్ చైర్మన్ వల్లూరిపల్లి ప్రభుకిషోర్ 68వ పుట్టినరోజు సందర్భంగా వరుణ్ బజాజ్ మైలవరం, లైన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం, విజయవాడ జూబ్లీ హరిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వివేకానంద విద్యార్థులచే మైలవరం పురవీధుల్లో ఆర్గాన్ డొనేషన్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీవీ సత్య నారాయణ, మైలవరం, జూబ్లీ హరిత విజయ వాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయ రాజగోపురానికి రంగులతో అలంకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో వైభవంగా నిర్వహించు దసరా - 2023 మహోత్సవాల ఏర్పాట్లులో భాగంగా ఆలయ పెద్దరాజ గోపురానికి వివిధ రంగులతో అలంకరణ చేయు పనులు శనివారం వేగవంతంగా జరుగుతున్నాయి. దసరా మహోత్సవాల సందర్బంగా భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లు వేగంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్బముళ్ళ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు.

మాట్లాడుతున్న హెచ్‌ఎం సత్య నారాయణ

ఆటల పోటీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం జుజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.సత్య నారాయణ మాట్లాడుతూ మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కబాడి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారు నియోజక వర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల పి.డి.లు, ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ సమస్యపై సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : చెత్త డంపింగ్ యార్డ్‌కు స్థలం సేకరించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం శివాలయం వద్ద నిరసన కార్యక్రమం, సంతకాల సేకరణ జరిగింది. గన్నవరం పట్టణంలో సేకరించిన చెత్తను ఆగిరిపల్లి రోడ్డులో ఇరువైపులా వేయడం వల్ల దాని నుంచి వచ్చే దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు కాట్రగడ్డ జోషి మాట్లాడుతూ చెత్త డంపింగ్‌కు స్థలం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రభుత్వాలు ఆ బాధ్యతను విస్మరించడం వల్ల చెత్త సమస్య గన్నవరాన్ని పట్టిపీడిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఉదయ భాస్కరరావు, మిరప నాగేశ్వరరావు, జాస్తి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, ఉడత రామకష్ణ, సాంబశివరావు పాల్గొన్నారు.

అన్నవరంలో ఎల్ఇడి కాంతులు

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో గల అన్నవరం గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుతో రహదారులు కొత్త వెలుగులు నింపుకు న్నాయి. గ్రామ పంచాయతీ నిధులతో సర్పంచ్ తుమ్మా సోములమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో అన్నవరం గ్రామంలో వీధి స్తంభాలకు శనివారం నుంచి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. వీధి స్తంభాలకు గతంలో బల్బులు, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయగా, అవి వర్షాకాలంలో ఎక్కువగా మరమ్మతులకు గురై పాడైపోతున్నాయి. దీనితో గ్రామస్తుల సౌకర్యార్థం రాత్రివేళల్లో ప్రజలు నిర్భయంగా తిరగడానికి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ సోములమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మా రవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ

మంగళాపురంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎవరెన్ని పొత్తులతో వచ్చినా రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు సుసాధ్యం అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు, ఆయన తనయుడు సింహాద్రి వికాస్ బాబు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు సమం ధ్వంతంగా అందిస్తున్న జగన్ పాలన ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన రాట్నాలు, తాసిల్దార్ కే గోపాలకష్ణ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బివి సుబ్బారావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు

భోగరాజు పట్టాభి జీవితం భావితరాలకు ఆదర్శం

కృష్ణాప్రతినిధి : ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమర యోధుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య జీవితాన్ని భావితరాలకు తెలియజేయడం మనందరి కర్తవ్యమని ప్రముఖ న్యాయవాది, డాక్టర్ పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ అధ్యక్షులు సోడిశెట్టి బాలాజీ రావు అన్నారు. స్వాతంత్ర సమర యోధుడు స్వర్గీయ భోగరాజు స్మారక భవనం నిర్మాణంపై నగర కార్పొరేషన్ నుండి అనుమతులు ఇప్పించాలంటూ నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మకు శనివారం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేమూరి రామకష్ణారావు, పివి ఫణి కుమార్, విఎస్ఎస్ ఆర్ శర్మ, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

త్వరగా ఓటర్ల జాబితా సవరణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించిన క్లెయిమ్ ఫారంలను రెండు రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ వెంకటరమణ, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు నమోదు, తొలగింపులు, చేర్పులు మార్పులకు సంబంధించిన క్లెయిమ్ ఫారంలను రెండు రోజుల్లో పరిష్కరించా లన్నారు. హేతుబద్ధీకరణ ప్రకారం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి పంపాలన్నారు. ఒకే ఇంటిలో 10 కంటే ఎక్కువగా ఓట్లు ఉన్న ఇంటిని మరొకసారి పరిశీలించి పక్కాగా రికార్డులు నిర్వహించా లన్నారు. రాబోయే రోజుల్లో ఎవరైనా విచారించినప్పుడు అవి ఆధారాలుగా ఉంటాయన్నారు. ఈ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారన్నారు. మంగళవారం ఓటర్ నమోదు అధికారులు(ఈఆర్ఓలు), బూతు స్థాయి అధికారులతో సమగ్ర సమీక్ష జరిపి పనితీరును పరిశీలి స్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా ఇతరుల ప్రకారం ప్రతి వారం బుధ, శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అధికారి ఒక డైరీ నిర్వహించాలని అందులో వారు పర్యటించిన మండలము, గ్రామము, అర్జీదారుని పేరు పరిష్కరించిన సమస్య మాట్లాడిన తీరు ఫోటో లేదా వీడియో తో సహా రికార్డు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం నేరుగా ముఖ్యమంత్రి కి చెప్పే కార్యక్రమం దీనిపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరిగా అవసరమన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఎన్నికల నమోదు అధికారులు, తహాశి ల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం అభినందనీయం : ఎంపిపి

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గ్రామాభివృద్ధికి అవసరమైన సచివాలయ నిర్మాణానికి విలువైన స్థలాన్ని వితరణ చేయడం అభినందనీయమని ఎంపీపీ యరగొర్ల నగేష్ అన్నారు. పెరికీడులో 40 లక్షల ఎన్ఆర్జీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం నాటక రంగ డైరెక్టర్ నక్కా గాంధీ, సర్పంచ్ జాన్ ప్రకాష్, జెడ్పీటీసీ కొమరవల్లి గంగాభవాని దాతలతో కలిసి ప్రారంభించారు. ప్రజల వద్దకు పరిపాలన తెచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసి లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని ప్రజలకు సత్వర సేవలందించే విధంగా సచివాలయ సిబ్బంది పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. తదనంతరం స్థలదాతలైన తెర్లి రామ్మోహనరావు, శివగారి దంపతులను వేదమంత్రోచ్చారణతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నక్కా గాంధీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలే మారిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వందు రాణి, ఉపసర్పంచ్ మజ్జి దీవెనకుమార్ వేగిరెడ్డి, రవి,పీఏసీఎస్ ఆధ్యక్షుడు మూల్పూరు ప్రభుకాంత్, చిన్నాల గణేష్, బాపులపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు ఎర్రంశెట్టి రామాంజనేయులు, నన్నపనేని చలపతిరావు, నండూరి శర్మ, నక్క బాబు పాల్గొన్నారు.

భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణమే లక్ష్యం

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రపంచ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మత్స్యకార సంక్షేమ సమితి శనివారం మంగినపూడి బీచ్ లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీ పట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని భూమండలం చుట్టూ మన కోసం కలిగి ఉన్న ముఖ్యమైన జలవనరుల్లో సముద్రం ఒకటని కోట్లాది జలజీవరాసులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని తెలిపారు. మంగినపూడి బీచ్ వద్ద చెత్త వేయుటకు డస్ట్ బిన్లను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ప్రకతి ప్రేమికులు పర్యాటకులు వాటిని వినియోగించుకోవాలని సూచిం చారు. జలవనరులు కాలుష్యం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిదని రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు పోలయ్య, పరిమెల్లవాసు, తాతయ్య మరియు ఆర్కే కాలేజ్ విద్యార్థులు జనసేన పార్టీ నాయకులు శ్రీపతి వాకలరావు గడ్డంరాజు, వంపుగడవల చౌదరి, కర్రీ మహేష్, కొట్టె వెంకట్రావు,బీరం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందించిన ఉప్పాల హారిక

నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే మరిన్ని పదోన్నతుల పొందాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆకాంక్షించారు. కృష్ణా జిల్లా పరిషత్ లోని వివిధ విభాగాల్లో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల పిల్లల 16 మందికి శనివారం ఆమె చాంబర్లో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే మీ విధి నిర్వహణకు న్యాయం చేసినట్లు అవుతుందని ఆ విధంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్ -5, టైపిస్ట్-7, ఆఫీస్ సబార్డినేట్-2 ఉత్తర్వులను మరియు లాబ్, లైబ్రరీ అసిస్టెంట్ లకు జూనియర్ అసిస్టెంట్(2) లు గా పదోన్నతి కల్పించి మొత్తము 16 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వీర్ల జ్యోతి బసు,ఉప ముఖ్య కార్యనిర్వణాధికారి జి. శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక

పతకాలు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యా ర్థులు మెడల్స్ ను సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ వారు ఆగస్టు 12 13 వ తేదీల్లో భీమవరం నిర్వహించిన జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో సివిల్ ఇంజనీర్ విద్యార్థి ఎస్ డి బాజీ, త్రీ మినిట్స్ ఎండో రన్స్ నందు పి నాగశ్రీహరి, ఎన్ ఏసుబాబు డబుల్ టచ్ టీం రిలీఫ్ నందు జె కార్తీక్, వెంకట సతీష్ రెడ్డి స్పీడ్ స్ట్రక్ట్ టీం రిలీవ్ నందు, జే ధనుంజయ్, వి విజయ, కె లక్ష్మి, టీ నికిత , ఎస్.కె ఇమ్రాన్ కాంస్య, వెండి పథకాలను సాధించారు. ఈనెల 30వ తేదీ నుండి అక్టోబర్ 1 ,2 తేదీలలో మహారాష్ట్ర నాసిక్ లో జరగబోయే జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో వీరు పాల్గొనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, రవీంద్రబాబు, డాక్టర్ బి కరుణ కుమార్ పిడి మత్తి శంకర్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

భోజనం రుచి చూస్తున్న కల్పన

ప్రజాశక్తి-గన్నవరం : మధ్యాహ్న భోజనం చాలా రుచిగా బాగుందని స్టేట్ అకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ కల్పన పేర్కొన్నారు. శనివారం గన్నవరం మండలం దావాజీ గూడెంలోని జిల్లా పరిషత్ హై స్కూలును ఆమె తనిఖీ చేశారు. పాఠశాల అకాడమిక్ రికార్డులను చూశారు. విద్యార్థులతో కాసేపు ఇంటరాక్ట్ అయ్యారు. పార్టీ అంశాలలో విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల ద్వారా పరీక్షించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం ను పరిశీలించి, ఆహార పదార్థాలను తిని రుచి చూశారు. ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉండటంతో సూపర్ అంటూ కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ, రజని పాల్గొన్నారు.

కాగడాల ప్రదర్శనలో గద్దె తదితరులు

టిడిపి కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ముఖ్యమంత్రి , వైసిపి నేతలు అవినీతి పరులైనందున అందరికీ అవినీతి అంటించే ప్రయత్నాలు చేస్తున్నారని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం సాయంత్రం శాసన సభ్యులు గద్దె రామమోహన్ నేతృత్వంలో పటమట రైతు బజార్ వద్ద కాగడాల ప్రదర్శన జరిగింది. ఈకార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా చంద్రబాబు రాష్ట్రంలో యవతకు సాంకేతిక శిక్షణ ఇస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ యువతకు గంజాయి అలవాటు చేస్తున్నాడన్నారు. ఒక్క అవినీతి మరకలేకుండా ఇప్పటివరకు ఒక్క కేసు కూడా లేని చంద్రబాబును కక్ష పూరితంగా జైలుకు పంపారని విమర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనూరాధ, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గద్దె అనురాధా

టిడిపి కార్యాలయంలో దీక్షలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అప్రజాస్వామికంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వై.ఎస్.జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధా అన్నారు. మేధావులు మౌనం వీడి ప్రజల్లోకి వచ్చి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల వెనుక ఉన్న వాస్తవాలను చెప్పాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం ఆటోనగర్‌లోని టిడిపి జిల్లా కార్యాలయ ఆవరణలో తూర్పు నియోజకవర్గ ఎంఎల్‌ఎ గద్దె రామమోహనరావు, మహిళా విభాగం ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నగరంలోని మూడు నియోజకవర్గాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎల గద్దె రామమోహనరావు, ఎంపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత నగరాలకు యువత భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భాగంగా ఈనెల 17న ఉదయం 6 గంటల నుండి వారధి రివర్ ఫ్రంట్ 18వ డివిజన్, గాంధీ కొండ, పివిపి మాల్ వద్ద పోటీలు నిర్వహించనున్నట్లు విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు. చెత్త రహిత నగరాలను నిర్మించడానికి యువత భాగస్వామ్యంతో కొండలు, పర్యాటక ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేపడతామన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని స్వరాజ్ మైదానంలో చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను శనివారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పరిశీలించారు. అనంతరం ఎంఎల్‌ఎ, మేయర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడి బొడ్డున ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ మేనేజర్లు కె. కష్ణమోహన్, జావీద్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపిఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

స్కిల్ డవలప్‌మెంట్లో అవినీతి లేదు : గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఆవరణలో ఉన్న స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌ను శనివారం తూర్పు ఎంఎల్‌ఎ గద్దె రామమోహనరావు సందర్శించారు. అక్కడి పరికరాలను, మిషనరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్ స్కీం పేరుతో చంద్రబాబు స్కామ్ చేశారని చెప్పి ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. అక్రమ అరెస్టును కప్పిపుచ్చుకునేందుకు ఎటువంటి పరికరాలు లేవని, సీమెన్స్ కంపెనీ అంటేనే తమకు తెలియదన్నట్లు వైసిపి వారు సిగ్గులేకుండా అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ

వినాయక చవితికి పూజ అనంతరం, పుష్పాలను, ఆకులను వేసేందుకు నగరపాలక సంస్థ వారు ప్రత్యేకంగా (బిన్స్) డబ్బాలను కేటాయించినట్లు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు. వాటిని మరింత పవిత్రకరంగా మార్చుకోవడానికి నగర ప్రజలంతా సహకరించాలని కోరారు. వినాయకచవితి పండుగను విజయవాడ నగరపాలక సంస్థ వారితో కలిసి పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విత్తనాలతో కూడిన మట్టి వినాయకుని పూజించడమే కాకుండా వినాయకుని పందిళ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పర్యావరణ అనుకూలమైన వస్తువులనే వాడాలని, పూజకోసం ఉపయోగించే పూజ సామగ్రి అయిన పుష్పాలు, ఆకులు, పండ్లను నిరుపయోగంగా పారవేసే విధానాన్ని మార్చుకోవాలని సూచించారు.

నూతన పైపులైన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 49వ డివిజన్‌లో నూతన పైపు లైన్ల ఏర్పాటుకు శనివారం మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రూ.48.20 లక్షలతో నూతన పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పైపులు మారుస్తున్నామని చెప్పారు. సురక్షిత నీరు ఇవ్వడానికి కషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ టెక్నాలజీ అవసరం

గోరా సైన్స్ సెంటర్ డైరెక్టర్ నియంత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల సంభవిస్తున్న భూకంపాలు, వేడిగాలులు, అధిక వర్షపాతం, వరదలు...గ్లోబల్ క్లైమెట్లో వస్తున్న మార్పులకు సూచికలుగా కనిపిస్తున్నాయని గోరా సైన్సు సెంటర్ డైరెక్టర్ జి.నియంత పేర్కొన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా శనివారం నాస్తికకేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో నియంత మాట్లాడుతూ గాలిలో పెరిగిపోతున్న కార్బన్ డైయాక్సైడ్ నిరోధానికి గ్రీన్ టెక్నాలజీల అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణతతో పర్యావరణం దెబ్బతిని అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. కాలుష్యాలకు ముఖ్యకారణం అధికంగా ఉపయోగించే డీజిల్, పెట్రోలే అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజయవాడ ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు వి.సరోజ ఈ పోటీలను ప్రారంభించారు. ఇంకా ఈ సభలో రశ్మి, డాక్టర్ మారు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

IA No.1189/2023

ఓ.యస్.నెం.101/2009

బోడపాటి హరిబాబు మరియు ఒకరు..... పిటిషనర్స్

మరియు

నూర్ ఖాన్ (డైడ్) మరియు ఇతరులు

...... రెస్పాండెంట్స్

To

ఆర్7) షేక్ మక్బూల్ తండ్రి మీరాసాహెబ్,
ముస్లిం, వయస్సు 49 సం.లు, నియర్ రేడియో
ఖాదర్, డ్రై ఫిష్ మార్కెట్, ఇన్ చెపువ
(నెప్యూ ఆఫ్ రేడియో ఖాదర్), విజయవాడ.

పై నెంబరు పిటిషన్ లో కోర్టువారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు, కావున కోర్టువారు నీకు నోటీసు నిమిత్తము తేది. 25-09-2023కు వాయిదా వేసి వున్నారు. ఆ రోజు ఉదయం గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని, నీ ఏజెంటు ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను. లేనిచో కోర్టువారు కేసును నీ పరోక్షమున తీర్మానించ బడును.

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేటు, ఒంగోలు
సెల్ నెం. 9866911718

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

DOP :151/2021

గంధం ప్రవీణ ....పిటిషనరు

వర్సెస్

చెట్టి లెస్ లీ ఫిలిప్ .... రెస్పాండెంట్

నోటీసు

To
చెట్టి లెస్ లీ పిలిప్
తండ్రి చెట్టి శ్యామ్యేల్ లెక్చరర్ జమ్మి చెట్టు వద్ద
బల్లంవారిపేట, క్రీస్తు రాజపురం,
సాబు టైలర్స్ పక్కన, కంధారి హొటల్,
లబ్బీపేట, విజయవాడ-520002, కృష్ణా జిల్లా

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన నెంబర్ న పై తెలిపిన పిటిషనరు మీపై మీకు తేది 27.07.1999 న క్రిస్టియన్ సాంప్రదాయం ప్రకారం పై పిటిషనర్‌తో జరిగిన వివాహమునకు విడాకులు కోరుతూ చీటింగ్, హింస, వదిలివేసి ,వెళ్లిన కారణములతో ఇండియన్ డైవర్స్ యాక్ట్1869 సెక్షన్ 10(1)(1x) మరియు(x) ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకొని యున్నది ఇంది విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 22.09.2023 న వాయిదా పడింది ఆ రోజు ఉదయం 10:30 కి హాజరపడి మనవి చేసుకొన వలసిందిగా తెలపడం అయినది లేనియెడల మీ పరోక్ష ముందు పై పిటిషను తీర్మానించబడునని తెలుసు కునేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గాలి సుధాకర్
Y. మౌనిక
జి.ప్రకాష్
గుంటూరు రామమూర్తి
పిటిషనరు తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఏ.నెం:54/2020

ఇన్

ఓ.ఎస్.నెం:244/2018

వెన్నపూస ఆదిలక్ష్మి ... పిటీషనర్/వాది

వర్సెస్

వేమన నాగమ్మ మరియు ఇతరులు

...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు

ప్రపోజుడ్ 5వ ప్రతివాది

అయిన వేంపాటి జస్వంత్ రెడ్డి, తండ్రి నారాయణ రెడ్డి, నివాసము డోర్ నెం :2-56, బల్లెం వారి వీధి, రింగ్ రోడ్, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

మీపై వాది మిమ్మల్ని 5వ ప్రతివాదిగా చేర్చుటకు పిటిషన్ దాఖలు చేసినాడు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది.10-10- 2023న ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం : పొదిలి

తేది: 15-09-2023 ఇట్లు

బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్ :9866280305

మహారాజశ్రీ గుడివాడ XI దవ అదనపు జిల్లా కోర్టు కృష్ణాజిల్లా, గుడివాడ

I.A. No. 308/2019 in A.S. No. 31/2012

Between

కొమ్మినేని మధుసూదనరావు, మరిఒకరు... పిటీషనర్లు

మరియు

కొమ్మినేని వెంకటరమణ మరియు ఇతరులు

.... రెస్పాండెంట్లు

R3 : K.Seetharavamma W/o Ramachandra Rao, Hindu, Aged 61 years, D.No. 2-89, Purushottapatnam, Gannavaram Mandal.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాడెంటు నెం.3కి నోటీసు పేపరు ప్రకటన ద్వారా అమలు పరచుటకు పై నెంబరు పిటీషన్‌ను ది. 20-9-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో 3వ రెస్పాండెంటు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరుగల పిటీషను రెస్పాండెంటు నెం.3 పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటం అయినది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ

ది.16-09-2023 కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9490881180

ర్యాలీలో రజకులను అవమానించేలా వ్యాఖ్యలు సరికాదు

విస్సన్నపేట : బెంగళూరులో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఐటి ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఓ మహిళ మాట్లాడిన పదాలను రాష్ట్ర రజక జనసేవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జేటి రాజేంద్రప్రసాద్ ఖండించారు. ఆమె మాట్లాడిన తీరు రజక వత్తి చేసుకునే వారిని అవమానించేలా ఉన్నాయని, అవమానకరంగా బానిసల్లాగా అని సంబోధించిన తీరు సరికాదని పేర్కొన్నారు. రజకులు వెధవలు అని ఆమె చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఐక్యంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఒక కులాన్ని ఎద్దేవా చేసి మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.

సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా జెసి డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ తదితరులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విష్ణు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు నాలుగో విడత కింద 15,424 మందికి రూ.23.14 కోట్లను ఖాతాలలో జమ చేసినట్లు చెప్పారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన్నప్పటి నుండి ఈ 52 నెలల్లో కాపుల సంక్షేమానికి వివిధ పథకాల ద్వారా రూ.39.247 కోట్లు లబ్ధి చేకూర్చిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎంఎల్‌ఎ వెలంపల్లి మాట్లాడుతూ తొలి విడతలో 12,892 మందికి రూ.19.33 కోట్లు, రెండో విడతలో రూ.13,798 మందికి రూ.20.70 కోట్లు, మూడో విడతలో 14,641 మందికి రూ.21.96 కోట్లు లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్, డిప్యూటి మేయర్లు ఆవుతు శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గ, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు గౌస్ మోహిద్దీన్, బట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె. గీతాంజలిదేవి, బిసి కార్పొరేషన్ ఏఇ కె. రాజేంద్రబాబు, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజిత సంపత్ పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ కష్ణాజిల్లాలో ఈ ఏడాది 23,110 మంది కాపు, బలిజ, తెలగ, వంటరి మహిళలకు రూ.34.67 కోట్లు, నాలుగేళ్లలో మొత్తం 66,825 మందికి రూ.100.24 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు చెప్పారు. అవినిగడ్డ నియోజకవర్గంలో 6881 మందికి రూ.1032.15 కోట్లు, గన్నవరంలో 1417 మందికి రూ.212.55 కోట్లు, గుడివాడలో 1694 మందికి రూ.254.10 కోట్లు, మచిలీపట్నంలో 3956 మందికి రూ.593.40 కోట్లు, పామర్రులో 2221 మందికి రూ.333.15 కోట్లు, పెడనలో 4489 మందికి రూ.673.35 కోట్లు, పెనమలూరులో 2452 మందికి రూ.367.80 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మచిలీపట్నం డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, జిల్లా బిసి సంక్షేమ, సాధికారిత అధికారి ఏ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు సంఘీభావం

ప్రజాశక్తి-అవనిగడ్డ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అవనిగడ్డలో మాజీ సభాపతి మండలి పెద్ద ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం ఎదుట జరుగుతున్న రిలే దీక్షలో భాగంగా శనివారం నియోజకవర్గంలో నలుమూలలకు చెందిన బీసీ సంఘాల నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, మోర్ల శివ, లుక్క వెంకట పిచ్చయ్య, అద్దంకి పాండురంగారావు, వుప్పాల పోతురాజు, కొపనాతి సత్యనారాయణ లతోపాటు 35 మంది దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం ప్రారంభిం చారు. అదేవిధంగా నాగాయలంకలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట టిడిపి నాయకులు మేడికొండ విజయ్, న్యాయవాది కర్ర సుధాకర్ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను మండలి వెంకట్రామ్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు(బుల్లయ్య) మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కాగా సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, విశ్వనాథపల్లి పాప, బండే కనకదుర్గ, తలసిల స్వర్ణలత పలువురు టిడిపి నాయకులు తెలుగు మహిళలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం కడవకొల్లులో వడ్డే బసవరాజ్యం మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో టీడీపీ, జనసేన నాయకుల రిలేదీక్షలో టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడెప్రసాద్ పాల్గొన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబ రావు, కార్యదర్శి కాటూరు శరత్, కొండాప్రవీణ్, లక్ష్మీనారాయణరెడ్డి, పోతురెడ్డి, షేక్ఇన్ భాషా, పాలడుగుమాధవి, ఎన్. ప్రగతి, రత్నకుమారి, నీరజ, వెంకటేశ్వరరావు, ఈడే అంజిబాబు, గుర్రం చంద్రశేఖర్, వేమూరు శ్రీనివాసరావు, వెంకటనారాయణ దీక్షలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వరలకుమార్ రాజా సంఘీభావం తెలిపారు. రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ,గ్రామ సీనియర్ నాయకులు ఎస్ వి, గిరిబాబు, గ్రామ ఎంపీటీసీ నర్రా అప్పారావు, గ్రామ సర్పంచ్ వీరంకి రమాదేవి, వరహలరావు, పార్లమెంట్ నాయకులు అంజి రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువు సెంటర్లో ఒకరోజు రిలే నిరాహార దీక్ష ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో శనివారం జరిగింది. తెలుగుదేశం పార్టీ కష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ, రాజనీతిజ్ఞుడు కొనకల్ల నారాయణ దీక్షా శిబిరాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, దగాని లెనిన్ మహిళా నాయకురాళ్లు చలసాని దివ్య, నత్తవాణి, సుభద్ర, పార్వతి, రాణి, నాయకులు గుణపనేని శ్రీనివాసరావు, కాగిత లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 4వ రోజు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ శిభిరాన్ని మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లియ్యలు సందర్శించారు. అనంతరం రాష్ట్ర పార్టీ ముంద్రించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు షయ్యద్ జబీన్ పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో శనివారం అయన స్వగృహం వద్ద 4వ రోజు రిలే నిరహర దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ బుల్లియ్యలు దీక్షలు చేస్తున్న వారిని సందర్శంచారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ మచిలీ పట్నం నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్టియుసి ఆధ్వర్యంలో మచిలీ పట్నంలోని బలసాయి డిగ్రీ కళాశాల విద్యార్ధిని విద్యార్థులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. రైలుపేట సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తక్షణమే న్యాయం జరగాలని నినదించారు. మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ప్రధాన కూడళ్లలో ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే అరెస్ట్ ను నిరసిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎంవి.బాబాప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...

అవనిగడ్డలో...

ఉంగుటూరులో కార్యకర్త మృతదేహాన్ని నివాళి

అరెస్టుకు ఆవేదనతో కార్యకర్త మృతి

ఉంగుటూరు : చంద్రబాబు అరెస్టుకు మనస్థాపంతో మానికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 30 సంవత్సరాలు నుండి బూత్ ఏజెంట్ గా పని చేస్తూ పార్టీ పై ఎనలేని అభిమానం తో విశేష సేవలందించిన నాయకులు ఆరికట్ల వెంకటేశ్వరరావు (బుడ్డియ్య) (80) తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆరికట్ల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకట కష్ణా రెడ్డి పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. ఆరికట్ల రవి, ఎడ్లపల్లి విజయ్, రమేష్, బడుగు కిషోర్, ప్రశాంత్, రాజకుమార్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : గణేష్ ఉత్సవాల నిర్వహణకు పోలీస్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని సిఐ కనకా రావు తెలిపారు. శనివారం గన్నవరం పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహిం చారు. తొమ్మిది రోజులు పాటు జరిగే కి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ తో పాటు విద్యుత్ శాఖ పంచాయతీ అనుమతులు కూడా ఉండాలని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకో వాలన్నారు. ఇష్టాను సారంగా ఉత్స వాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పూజారి కార్యక్రమాల సమయంలో ఎదుటివారిని ఇబ్బంది పెట్టే విధంగా మైక్ సౌండ్ పెట్టడం, సాంస్కృత కార్యక్రమాలు పెట్టడం వంటివి చేయకూడదు అన్నారు. ప్రజలందరికీ ఇబ్బంది లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలని సూచిం చారు. చివరి రోజున యాత్ర కార్యక్రమం కూడా జాగ్రత్తగా చేయాలన్నారు. పోలీసులు నిత్యం మీ శిబిరాలనుపై డేగ కన్ను వేసి ఉంటారని తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో సీఐ జి శ్రీనివాస్ బాబు, ఎస్ఐల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విగ్రహ ప్రతిష్ట పందిళ్ల మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి మైక్ యజమానితో కలిసి 12 మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలపాలని, వారి గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలు కూడా పోలీసు వారికి చూపించి అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-విజయవాడ : స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) 45వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగింది. ఎస్‌డబ్ల్యుఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా విజయవాడ మెయిన్ డిపో వద్ద సీనియర్ నాయకులు మల్లిఖార్జునరావు, గవర్నర్‌పేట 1,2 డిపోల వద్ద గౌరవాధ్యక్షులు బి కొండలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు బిడిఆర్ రెడ్డి మాట్లాడుతూ...ఐక్యత, పోరాటం నినాదంతో ఎపిఎస్ఆర్‌టిసిలో కార్మిక, ఉద్యోగ సమస్యలపైనే కాక, సంస్థ అభివృద్ధి కోసం ఎస్‌డబ్ల్యుఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఐక్యపోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశ్యంతో 1979 సెప్టెంబర్ 16న ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు సంస్థలో ఎదురయ్యే అనేక సమస్యలపై ఫెడరేషన్ అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. కార్మిక, ఉద్యోగులను చైతన్య పరచడంలో, రాబోయే సమస్యలను ముందుగా గుర్తించి, యాజమాన్యాన్ని, తోటియూనియన్‌లను హెచ్చరించడంలో , ఆర్టీసి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేసిందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌కెవి భాస్కరరావు మాట్లాడుతూ...సమస్యల పరిష్కారంకోసం పోరాటాలు సాగించడంలో ఫెడరేషన్ తన పంథా కొనసాగిస్తుందని అన్నారు. ప్రభుత్వంలో సంస్థ విలీనం తరువాత ఉద్యోగ, కార్మికులు కోల్పోయిన హక్కులు తిరిగి సాధించేంత వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పరమేశ్వరరావు, కోశాధికారి కె శ్రీనివాసరెడ్డి, నాయకులు పి దుర్గారావు, శ్రీనివాసరావు, వాణిశ్రీ తదితర ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న కొడాలి నాని

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇటీవల మతి చెందిన వైయస్సార్ పార్టీ జిల్లా నాయకుడు డోకాలా కనక రత్నాకరరావు కుటుంబాన్ని శనివారం గుడివాడ నియోజకవర్గం శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు ,(నాని,) పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఏర్పాటు కాబడినప్పటి నుంచి పార్టీ ద్వారా కనక రత్నాకరావు ప్రజలకు అనేక సేవలను అందించారని అన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని అన్నారు ఆయన భార్య భాగ్య లక్ష్మికి వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పాలేటి చంటి, కొండాలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, సాయిన దుర్గాప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

ఓటర్ల మార్పులు, చేర్పులపై సమావేశం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఓటర్ల జాబితా సవరణ ద్వారా మార్పులు చేర్పులు చేస్తూ 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తు న్నట్లు పమిడ ముక్కల మండల తహసీల్దార్ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలం లోని 58 పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ల మార్పులు, చేర్పులపై చర్చించారు.కొడాలి ఏసు, పదం ప్రబోధ్, ప్రభాకర్‌రావు, మహాలక్ష్మి, విజయ కుమార్ పాల్గొన్నారు.

గోతులు పూడ్చాలని నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక కిన్నెర కాంప్లెక్స్ రోడ్డు గోతులు పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే గోతులు పూడ్చాలని జనసేన నాయకుడు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌కె అధ్వర్యంలో కిన్నెర కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అర్‌కె మాట్లాడుతూ ఎప్పడు రద్దీగా ఉండే ఈ రోడ్డులో వాహనదారులు, విద్యార్థులు, ఈ రోడ్డులో పడిపోయి అసుప్రతి పాలైయరన్నారు. అనేక మార్లు ఈ విషయమై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకో లేదని అవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ రోడ్డుకు మర్మ తులైన చేయాలని డిమాండ్ చేశారు. జనసేన నాయ కులు నూనె అయ్యప్ప, కిరణ్, శివ, చరణ్, పాల్గొన్నారు.

నగదు పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో ఏర్పాటుచేసిన కాపు నేస్తం నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. బంటుమిల్లి మండలంలో 874 మంది లబ్ధిదారులకు వైయస్సార్ కాపు నేస్తం నగదు అందించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీపీ వెలివిల చిన్నబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, పిన్నింటి మహేష్, మట్ట నాగబాబు, కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగునీరు

- తెంపల్లి వాసులు ఇక్కట్లు

ప్రజాశక్తి-గన్నవరం : పంచాయతీలో నిధులు లేకపో వడం ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడం వల్ల తెంపల్లి వాసుని నిత్యం కష్టాలను ఎదుర్కొంటున్నారు. బడికి పిల్లలు వెళ్లాలంటే రోడ్డుపై మురుగునీరులో నడిచి వెళ్లాల్సి వస్తుంది. లేదనుకుంటే డ్రైనేజీ కూడా పై నడచి వెడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం 12 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తే ఈ రోడ్డు ఏర్పాటుకు వీలుంటుందని సర్పంచ్ కొలుసు శిరీష తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డుపై నీరు నిలబడిపోయింది. తెంపల్లి యాదవుల బజార్, పంచాయతీ ఆఫీస్ నుంచి తూర్పు బజార్ కు వెళ్లే రోడ్డులో 214 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. బల్లిపర్రు వెళ్లే 300 ఇళ్లలోని ప్రజలు పరిస్థితి ఇదే. 12 లక్షల గ్రాంట్ లేక ఆగిపోయిన రోడ్డు పనులు. ఇప్పటికైనా నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన నీరు

ముంపులో నగరం !

వీక్షణం

చినుకు పడితే చిత్తడవడమే కాకుండా, ఒక మోస్తరు వర్షం పడినా భారీ వర్షమైనా లోతట్టు ప్రాంతాలు మునగడంతో పాటు రహదారులపై కూడా మోకాళ్లలోతు నీరు నిలబడుతోంది. ఈ పరిస్థితి ఇప్పటిది కాదు. ఏళ్ల తరబడి ఎదురవుతున్నా...జనజీవనం ఇబ్బంది పడుతున్నా... ప్రభుత్వానికి, స్థానిక నగరపాలక సంస్థకు చీమకుట్టినట్లుగా కూడా ఉండటం లేదు అనే విమర్శ నగర వాసుల నుంచి వినిపిస్తోంది. ఇటీవల అడపాదడపా కురిసిన వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు, డ్రైన్లు, రహదారులు ఏకమైన కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. నగరంలో సగటున వెయ్యి మిల్లీమీటర్ల వర్షం కురుస్తుందని అధికారుల అంచనా. 60 కిలోమీటర్లకు పైగా నగర పరిధిలో ఔట్‌ఫాల్ డ్రైయిన్లు, మరో వెయ్యి కిలోమీటర్ల పొడవుకు పైగా మేజర్, మైనర్ అంతర్గత డ్రైయిన్లు ఉన్నట్లు అంచనా. నగరంలోని ఆయా డివిజన్లలోని అంతర్గత డ్రైయిన్లు, ఔట్‌ఫాల్ డ్రైయిన్లు దాదాపుగా అన్ని దెబ్బతిని, వాటి రూపురేఖలే మారిపోయాయి. వన్‌టౌన్, మరికొన్ని వ్యాపార ప్రాంతాలు, పెద్ద పెద్ద అపార్టుమెంట్లు, భవనాలు నిర్మాణాలు జరిగిన చోట్ల డ్రైన్లను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, అలాగే కొన్ని డ్రైన్లు దెబ్బతినడం, మరీ ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన స్టామ్ వాటర్ డ్రెయినేజి స్కీమ్ అర్ధాంతరంగా మధ్యలోనే నిలిచిపోయి, తవ్వి వదిలేసి డ్రైయిన్ల నిర్మాణాలు పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో ఏ చిన్న వర్షం కురిసినా విజయవాడ నగర ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వీటన్నింటికీ ప్రధాన కారణం స్టామ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ పథకాన్ని పూర్తి చేయకుండా, దానికి కేటాయించిన రూ.461 కోట్లలో సుమారు 289 కోట్ల నిధులను ప్రస్తుత ప్రభుత్వం దారి మళ్లించి, వేరే అవసరాలకు ఉపయోగించినట్లు ఈ స్కీమ్ దుస్థితే తేటతెల్లం చేస్తుంది. ఈ స్కీమ్‌ను అర్ధాంతరంగా మధ్యలోనే క్లోజ్ చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించక పోయినా, దాదాపుగా ఆదే పరిస్థితి అని స్వయంగా ఆయా శాఖల్లోని అధికారులు వెల్లడిస్తున్నారు. ఏ దశలో ఉందనేది స్పష్టంగా సంబంధిత అధికారులకు కూడా తెలియని పరిస్థితి. ఈ స్కీమ్‌ను కాంట్రాక్ట్ తీసుకున్న ఎల్‌అండ్‌టి కంపెనీ చేసిన అరకొర పనుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 50 కోట్ల వరకు బిల్లులకు పేమెంట్ చేయకపోగా, ఈ సంస్థకు సంబంధించి హెడ్ ఆఫ్ అకౌంట్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో చేసేది లేక మధ్యలోనే ఎల్‌అండ్‌టి కంపెనీ పనులను వదిలేసి ఆర్ధాంతరంగా వెళ్లిపోయిందని అధికారులు సైతం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. స్కీమ్ ప్రారంభించిన ఈ ఏడేళ్ల కాలంలో ఇప్పటి వరకు 40 శాతంలోపు మాత్రమే డ్రైయిన్ల వర్క్ పూర్తయినట్లు అనధికారికంగా వెల్లడవుతుంది. డ్రైయిన్ల వర్క్స్ నిలిచిపోయి ఏడాదిన్నరకు పైగానే అయింది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.461 కోట్లలో రూ.289 కోట్ల మేర నిధులను దారి మళ్లించిన ప్రభుత్వం, త్రిశంకుస్వర్గంలో ఉంచినట్లుగా ఈ స్కీమ్ పరిస్థితి తయారయింది. చేసిన వర్క్స్‌కు ఎల్‌అండ్‌టి కంపెనీకి బకాయిపడిన డబ్బును విడుదల చేయడం కానీ, కేంద్రం కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు చేసిన వర్క్స్, చెల్లింపులు పోను మిగిలిన నిధులను కేటాయించి పనులు ప్రారంభించేలా ప్రభుత్వం చేయడం కానీ, స్కీమ్‌ను క్లోజ్ చేస్తున్నట్లు అధికారికంగా వెల్లడించడం కానీ ప్రభుత్వం చేయడం లేదు. దీంతో అటు ఇప్పటి వరకు స్కీమ్‌ను పర్యవేక్షిస్తున్న ప్రజారోగ్య సాంకేతిక శాఖకు, ఇటు విజయవాడ నగరపాలక సంస్థకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన డైరెక్షన్ ఇవ్వకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని వైనంలో అధికారులు ఉన్నారు. అంతేగాక నగర పరిధిలో ఉన్న ఔట్‌పాల్ డ్రైయిన్లు, మేజర్, మైనర్ డ్రైయిన్ల మరమ్మతు పనులకు, కనీసంగా వీటిల్లో పూర్తి స్థాయిలో షిల్టు తొలగించడానికి మ్యాన్‌పవర్ కానీ, నిధులు కేటాయింపు లేకపోవడంతో అరకొరగానే పనులు జరుగుతుండటంతో ప్రతి రెయినీ సీజన్‌లో వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమవుతూ, డ్రైయిన్లు పొంగిపొర్లుతూ నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం సర్వసాధారణం అయింది. పరిసరాల పరిశుభ్రత నినాదాలకే పరిమితం అవుతుంది. ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఇటువంటి నేపథ్యంలో స్టామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్‌కు పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేసి, దానిని పూర్తిచేసి, డ్రైయినేజీ వ్యవస్థ మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని పౌరసంక్షేమ సంఘం, నగర ప్రజలు కోరుతున్నారు.

- రాజు

ఎసిఎం స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ) విభాగం ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ మిషనరీ (ఎసిఎం) స్టూడెంట్ చాప్టర్ ను శనివారం ప్రారంభించారు .కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ సోనేట్ హాల్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు డీన్ అకడమిక్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు సిఎస్సి విభాగ్యపతి డాక్టర్ డి వీరయ్య పాల్గొన్నారు. డీన్ అకడమిక్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు సిఎస్సి విభాగ్యపతి డాక్టర్ డి వీరయ్య చేతులమీదుగా చాప్టర్ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీన్ శ్రీనివాసరావు ఐఒటి, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వార అభివద్ధి చెందుతున్న సాంకేతిక ప్రాధన్యతను వివరించారు. హైదరాబాద్ డెక్కన్ ఎసిఎం చైర్ పర్సన్ డాక్టర్ సిఎస్ ఆర్ ప్రభు, వైస్- చైర్ పర్సన్ డాక్టర్ వి.మునిరాజు నాయుడు, సెక్రటరీ డాక్టర్ పి.కష్ణ ప్రసాద్ ఇఎస్ఎన్ మాట్లాడుతూ స్కైబర్ సెక్యూరిటీ, ఎఫ్ఒజి సాంకేతికతపై పట్టు సాధించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఇ ఫ్యాకల్టీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

హానర్ 90 5జి ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యాధునిక టెక్నాలజీతో హానర్ 90 5జీపి ఆవిష్కరించినట్లు సంస్థ సీఈవో మాధవ్ సేత్ తెలిపారు. నగరంలోని హానర్ సంస్థ కార్యాలయంలో ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఫ్లోటింగ్ డిస్‌ప్లే ఫీచర్‌తో కూడిన అద్భుతమైన 200 ఎంపీ ప్రధాన కెమేరాతో, హానర్ 90 5జీని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హార్ట్‌వేర్, సాఫ్టువేర్‌ను ఒకే పరికరంతో ప్యాక్‌చేసే సామర్థ్యం ఈ ఫోన్‌కు ఉందని తెలిపారు. ఆర్‌డి సామర్థ్యంతో కూడిన డిస్‌ప్లే టెక్నాలజీ, బ్యాటరీ టెక్ సాఫ్ట్‌వేర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. అన్ని హానర్ షోరూమ్‌లతో పాటు ఎలక్ట్రానిక్ షోరూమ్‌లలోనూ లభ్యమవుతుందని తెలిపారు.

సరికొత్తగా టెక్నో స్పార్క్ స్మార్ట్ ఫోన్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టెక్నాలజీ బ్రాండ్ టెక్నో, సరికొత్తగా టెక్నో స్పార్క్ పేరుతో నూతన స్మార్ట్ ఫోన్ మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎం.ప్రతాప్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని టెక్నో స్పార్క్ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. చంద్రయాన్ 3 విజయాన్ని పురస్కరిచంఉకుని సరికొత్తగా టెక్నో స్పార్క్ 10 ప్రో మూన్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి అన్ని షోరూమ్‌లలోనూ విక్రయాలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్‌ను పర్యావరణ అనుకూల ఎకో సిలికాన్ లెదర్‌తో తీర్చిదిద్దినట్లు తెలిపారు. చంద్రుని ఉపరితలాన్ని పోలి ఉండే కెమేరా మాడ్యుల్‌తో పాటు వినూత్న బ్లాక్ అండ్ వైట్ లెదర్ డిజైన్ ఈ స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకత అన్నారు.

విద్యావేత్త ఎస్.వి.రావుకు అభినందనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ కెఎల్.రావు నగర్‌లో రాకేష్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఎన్.వి. రావు ఇటీవల డాక్టరేట్ పొందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎపిఎస్ ఆర్‌టిసి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో చైర్మన్ టి.కృష్ణాంజనేయులు, జనరల్ సెక్రటరీ ఇవిఎస్ రామకృష్ణారావు, ఉప ప్రధాన కార్యదర్శి పి.నారాయణరావు, కార్యదర్శి రామారావులు ఎన్.వి.రావును పూలమాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. విద్యావేత్త ఎన్.వి. రావు డాక్టరేట్ పొందటం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.

ఎన్‌వి రావును సత్కరిస్తున్న దృశ్యం

నేడు విధాత హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సేవా దక్పథంతో విశిష్ట వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో విధాత హాస్పిటల్ రూపుదిద్దుకుంది. విశేష అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ శ్రేణి సాంకేతిక వసతులతో ప్రాణదాతగా నిలిచే విధాత హాస్పిటల్‌ను రాష్ట్ర గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్ ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం గురించి తెలియ జేసేందుకు మొగల్రాజపురంలోని విధాత హాస్పిటల్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా విధాత హాస్పిటల్‌ను నెలకొల్పామని అన్నారు. లాభాపేక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. గ్యాస్ట్రో, లివర్, ప్యాంక్రియాస్ అడ్వాన్డ్ లాపరోస్కోపిక్, బేరియాట్రిక్ సర్జరీలు, జనరల్ మెడిసిన్, అన్ని రకాల జ్వరాలు, షుగర్, బీపీ, పాముకాటు, పాయిజనింగ్ కేసులు, ఆస్తమా, టిబి, ఊపిరితుత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అత్యాధునిక గైనకాలజి ఆపరేషన్లు, లాపరోస్టోపిక్, ట్యూబల్ రీకనలైజేషన్, యాక్సిడెంట్, ట్రామా, ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు, మూత్రపిండాల వ్యాధులకు ఆపరేషన్లు, కిడ్నీ స్టోన్స్, సర్జరీలు, అన్ని రకముల యూరాలజి వైద్య సేవలు, న్యూరో, న్యూరో సర్జరీ వైద్య సేవలు, ఎమర్జెన్సీ సేవల కోసం ఎనస్తీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ల పర్యవేక్షణలో 24 గంటల ఐసీయు, ఎండోస్కోపి, కొలనోస్కోపి, బ్రాంకోస్కోపి, ఈఆర్సీపీ స్లీప్ స్టడీ, పల్మనరి ఫంక్షన్ టెస్టులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కొడాలి వెంకట ఉమాకాంత్, డాక్టర్ కె. యుగంధర్, డాక్టర్ ఎల్. పద్మజ పాల్గొన్నారు.

హాస్పిటల్ బ్రోచర్ విడుదల చేస్తున్న చంద్రశేఖర్, తదితరులు

స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌కు ఎంపికలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 13వ తేదీన నున్న హైస్కూల్ ఆవరణలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) కష్ణాజిల్లా జట్ల ఎంపిక కోసం సెలెక్షన్స్ నిర్వహించారు. అందులో అండర్ – 14, 17 బాలుర, బాలికల విభాగాలలో నున్న హైస్కూల్‌కు చెందిన 50 మంది పాల్గొనగా 21 మంది జిల్లా బాలుర, బాలికల జట్లకు ఎంపికయ్యారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నున్న జడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నున్నలోని వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ రెజ్లింగ్ పోటీలలు జరగనున్నాయి. ఆ పోటీలలో నున్న విద్యార్థులు ఉమ్మడి కష్ణాజిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించనున్నారు. నున్న హైస్కూల్‌లో చదువుతో పాటు క్రీడలలోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము. అందుకు నిదర్శనంగానే ఇంత మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్లు టి.విజయ వర్మ, టి.శ్రీలతకు ప్రత్యేకంగా అభినందనలు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బందం తరపున శుభాకాంక్షలు.

అండర్ - 14 బాలురు: డి సంతోష్, పి లక్ష్మీ పవన్

అండర్ - 14 బాలికలు: టి చిట్టిమ్మ, టి స్నేహలత, పి దీపిక, జి శైలజ, కె కావ్య, ఎ మేఘన

అండర్ - 17 బాలురు: ఎస్‌కె బడే సాహెబ్, జి అమర్ సుభాష్, టి శ్యామ్, టి రాజమౌళి, జి హరీష్, డి రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్, ఐ అఖిల్, ఎం భరత్ లోకేష్, జి కార్తీక్

అండర్ - 17 బాలికలు : ఎస్ లిఖిత, కె పల్లవి, బి హర్షిత, డి కార్తిక, ఎంపికయ్యారు.

రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఏషియన్ గేమ్స్ సాఫ్ట్ టెన్నిస్‌కు అనూష

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చైనాలో అక్టోబర్ 3 నుండి 7 వరకు జరుగనున్న ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టుకు విజయవాడకు చెందిన నెలకుదిటి అనూష ఎంపికైందని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు వి.శ్రీనుబాబు, డి.దిలీప్ కుమార్ తెలిపారు. అనూష ఆంధ్రప్రదేశ్ తరపున పలు అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. జాతీయస్థాయిలో పలు పతకాలు సాధించిన అనూష భారత జట్టుకు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్ టెన్నిస్ క్రీడా అభివద్ధి పదంలో నడుస్తుందనడానికి అనూష భారత జట్టుకు ఎంపిక కావడమే నిదర్శనమన్నారు. అనూష గత మూడు నెలలుగా జాతీయ శిక్షణ శిబిరంలోనే ఉందని, ఆసియన్ గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టు ఐదుగురు సభ్యుల బందంలో అనూష ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్ టెన్నిస్ అభివద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆమెచూర్ సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్), అన్ని జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థలకు, అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎంపికైన అనూష

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.